
మంత్రి వివేక్ వెంకటస్వామిని కలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఇన్‌చార్జి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:** జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని బుధవారం జహీరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందచేశారు. జహీరాబాద్ నియోజక వర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలపై మంత్రికి వివరించారు. నియోజకవర్గ అభి వృద్ధికి అధికంగా నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకుపోయారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించడమే లక్ష్యం

### మెదక్ జిల్లా ఎఎస్‌పి మహేందర్

**మెదక్ టౌన్, జూలై 30, (ప్రభాతవార్త) :** రాజనీతి శాస్త్ర విభాగం, విజన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్, రాజనీతి శాస్త్ర రాజా గౌడ్, విజన్ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ హాజరైనారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో యువత పాత్ర చాలా కీలకమని పెరుగుతున్న టెక్నాలజీ ఫేస్ బుక్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యేకించి పిల్లలు, మహిళల అక్రమ రవాణా జరుగుతోందని దీనిని అరికట్టడంలో విద్యార్థులు ముందుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారి కరుణశీల, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ రాజు, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ గంగాధర్ న్యాయవాది బాల నరసింహులు, ఎస్సై రామ్ చందర్ నాయక్, విజయ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మీనాక్షినటరాజన్ పాదయాత్ర చేసే దారిని పరిశీలిస్తున్న మంత్రి

## త్వరలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి పాదయాత్ర దారిని పరిశీలించిన మంత్రి

**చౌటకూరు, జూలై 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ త్వరలో పాదయాత్ర చేసే దారిని బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, శివంపేట గ్రామ అధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్, ఎస్‌సిసెల్ మండల చైర్మన్ రామస్వామి, రజక సంఘం మండల అధ్యక్షుడు చాకలి అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వినాయ్‌గౌడ్, అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పృథ్వీరి సాగర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ


పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**మిరుదొడ్డి, జూలై 30, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి, ఫార్మా కౌంట్, మ్యాచ్ కావాలని అలాగే మెడికల్ సిబ్బంది హాజరు పట్టిక పారదర్శకంగా ఉండాలని సూచించారు. ల్యాబ్‌ను పరిశీలించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని బిసి, ఎస్సీ బాలుర హాస్టళ్లను పరిశీలించారు. జిల్లా పరిషత్,మండల ప్రాథమిక పాఠశాల, హాస్టళ్లలో డైలీ మెనూ పాటించడం కోసం మానిటర్ చేయాలని ఎంఈవో ప్రవీణ్‌ను ఆదేశించారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్‌ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సేల్స్ రిజిస్టర్ పరిశీలించి రైతులకు భూ విస్తీర్ణం ప్రకారం మాత్రమే ఎరువులు అందజేయాలని ఎలా పడితే అలా ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఎరువులు అక్రమంగా విక్రయం జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం తిమ్మాపూర్ పిహెచ్‌సిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన హౌసింగ్ శాఖ అధికారులు


శుభాకాంక్షలు తెలుపుతున్న హౌసింగ్ అధికారులు.

**నారాయణఖేడ్, జూలై 30, (ప్రభాతవార్త) :** నారాయణఖేడ్ నియోజక వర్గానికి నూతన సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.ఉమాహారతికి హౌసింగ్ శాఖ అధికారులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి, అసిస్టెంట్ ఇంజినీర్లు సత్యనారాయణ, వంశీ, అంకుష్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై అధికారులు సబ్ కలెక్టర్‌కు సమగ్రమైన వివరాలు అందించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి కుటుంబానికీ మౌలిక అవసరం, ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులంతా కృషి చేయాలని, ఎటువంటి సమస్యలుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో భజన మండలి సభ్యులకు స్థానం

**మిరుదొడ్డి, జూలై 30, ప్రభాతవార్త :** జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లో గత నెలలో నిర్వహించిన కార్యక్రమానికి మిరుదొడ్డి భజన మండలికి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కింది. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి గ్రామానికి చెందిన 30 మంది భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో మిరుదొడ్డి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మండల అధ్యక్షులు లింగాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భజన మండలి సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించారు. భజన మండలి సభ్యులకు జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంగల రామ్‌రెడ్డి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంగల రామ్‌రెడ్డితో పాటు బృందం సభ్యులను సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ తోట కమలాకర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించి దేవాలయ ప్రతిమను అందించారు.


రామ్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

# ముఖ గుర్తింపుతో అక్రమాలకు చెక్

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 30, ప్రభాతవార్త:** ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థికంగా చేయూత నివ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు ప్రత్యేక ఆప్ ద్వారా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ గుర్తింపు యాప్‌తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు వేలిముద్రలు రానివారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం పేదకుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బిల్‌కలెక్టర్‌లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వంరూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ దారులు మృతి చెందితే సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి విషయం తెలియజేయకుండా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆలాంటి సంఘటనలు ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఇక సాగవు అన్నారు. ఆధార్‌కార్డు డేటా అనుసంధానంతో ఈ విధానం ఈ నెల నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు వస్తే అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ద్వారా పింఛన్ లబ్ధిదారులకు నిత్య అవసరాలకు నిధులు సకాలంలో అందేలా అధికారులు చర్యలుచేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 30 ప్రపోతవార్త:** ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు రైతులకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు సంగారెడ్డి పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపును బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు.ఫర్టిలైజర్ షాపులో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలని అన్నారు. ఈపాస్ మిషన్‌ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. అనంతరం ఒక రైతుతో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఎమ్మార్పీ రేటుకన్నా ఎక్కువ రేటుకు అమ్మారని తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ యూరియాను రైతులకు అధిక ధరకు విక్రయించి నందుకు షాపును సీజ్ చేయమని డిఏఓకు కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్లవద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటుచేయాలని సూచించారు. ఎరువుల కొరత తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ధనరాజు

## సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి

### జిల్లా వైద్యాధికారి ధనరాజు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో ఆరోగ్య కార్యక్రమాల పని తీరును మెరుగుపరుచుకోవాలని జిల్లా వైద్యాధికారి ధనరాజు ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సూపర్‌వైజర్లతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధకటీకాలు, గర్భిణీ స్త్రీల నమోదు ఎఎన్‌సి ప్రొఫైల్ చేసుకోవాలన్నారు. ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్ర పంపిణీ,నాలుగు సార్లు గర్భిణీ స్త్రీల పరీక్షలు, బర్త్ ప్లానింగ్ నిర్వహించాలన్నారు. ఈడిడి లిస్ట్‌ను ఆరోగ్య కేంద్రంలో డిస్ప్లే చేయాలన్నారు. ఈడిడి ప్రకారం సుఖ ప్రసవం జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను 102 ద్వారా అన్ని సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి పంపించాలన్నారు.ఎన్‌సిడి స్క్రీనింగ్,కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో తక్కువ ప్రగతి సాధించిన వైద్య అధికారులు,సూపర్‌వైజర్లు పనితీరు మెరుగు పర్చుకోవాలన్నారు. వైద్యాధికారులు యాప్రాన్ తప్పకుండా ధరించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు.రాపిడ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైద్యాధికారులు రేవతి, శ్రీనివాస్, అనంద్, నారాయణరావు, అరుణ్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

## మద్దూరు చెరువులో ములుగు వాసి మృతదేహం

### నడుముకు బండరాయి, కాళ్లు, చేతులు కట్టిపడేసిన దుండగులు

### సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు


**చేర్యాల (మద్దూరు), జూలై 30, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రానికి చెందిన వ్యక్తి హత్యకుగురై మద్దూరు మండలంలోని చెరువులో తేలాడు. స్థానికుల వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లా,ములుగు మండల కేంద్రానికి చెందిన తిగుళ్ల నెహ్రూ ఐకెపి(ఇంద్రక్రాంతి పథకం) కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడని ఎప్పటిలాగే సోమవారం విధుల్లో భాగంగా ఉదయం ఇంటి నుండి బయలుదేరి అదే రోజు సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో సోదరుడు భూచక్రం ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం మద్దూరు మండలంలోని గాగిళ్ళాపురం గ్రామ చెరువులో తేలుతుండడంతో అటుగా వెళ్తున్న వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి నడుముకు బండరాయితో పాటు తాళ్లతో కాళ్లు, చేతులు కట్టి చెరువులో పడేయడంతో హత్యగావించబడ్డాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ములుగు పోలీస్‌స్టేషన్ ముందు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.పోలీసుల అలసత్వం వల్లే నెహ్రూ హత్యగావించబడ్డాడని ఆరోపిస్తూ ధర్నా నిర్వహించారని సమాచారం.

## నర్సాపూర్ సాయిబాబా ఆలయంలో చోరీ

**నర్సాపూర్ జూలై 30, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలోగల సాయిబాబా ఆలయంలోని హుండీలోగల రూ. 20వేల చోరీ జరిగిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై లింగం కథనం ప్రకారం... నర్సాపూర్‌లోని సాయిబాబా ఆలయంలో మంగళవారం రోజు మాదిరిగానే పూజారి పంకజ్ గర్గే రాత్రి 8 గంటలకు తాళం వేసి వెళ్లిపోయాడని తెలిపారు. మరుసటి రోజు బుధవారం ఉదయం ఆలయానికి వచ్చేసరికి ఆలయం తలుపులు పగలగొట్టి ఉండటాన్ని చూసిన పూజారి ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర గొల్లశ్రీనివాస్‌యాదవ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా మరో ఆలయ కమిటీ సభ్యుడు చందన్ రెడ్డిలు ఇద్దరు కలిసి సాయిబాబా ఆలయం వద్దకు వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ తలుపులు పగలగొట్టి లోపలికి జొరబడి హుండినీ పగలగొట్టి హుండీలోగల రూ. 20వేల ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ చందన్ రెడ్డిలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం సాయిబాబా ఆలయానికి వెళ్లి పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి లింగం తెలిపారు.

# సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులతో ఆహార భద్రత

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


చిత్రియాల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**హవేళీఘన్పూర్, జూలై 30,ప్రభాతవార్త:** సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కలుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, తహసీల్దార్ సింధురేణుక, ప్రజాప్రతినిధులుతోకలిసి కలెక్టర్ రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి,నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అప్పటినుండి ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది అన్నారు. హవేలీఘన్పూర్ మండలంలో అర్హత కలిగినవారికి 650 రేషన్‌కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు. కుచాన్‌పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజ పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రేషన్‌కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్‌కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రతి పేదవారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు, పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు...**

**పాపన్నపేట, జూలై 30, ప్రభాతవార్త :** జిల్లాలో కొత్తగా 9964 రేషన్ కార్డులు మంజూరి చేశామని, దీని ద్వారా 44,694 మందికి లబ్ధిచేకూరినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. బుధవారం మండలపరిధిలోని చిత్రియాల్‌లో రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నాళ్లుగానో రేషన్ కార్డుల కోసం ఎదిరి చూస్తున్నకల ఈ రోజు నెల వేరిందన్నారు.జిల్లాలో ఇప్పటికే శాసనసభ్యుల ద్వారా రేషన్‌కార్డుల పంపిణీ జరిగిందన్నారు. జనవరి 26న ప్రజా పాలన రోజు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంగా, రేషన్ కార్డులేని వారి కోసం ఒక ఫార్మాట్ ఇచ్చినట్లు చెప్పారు. అందులోని అంశాలను వరిశీలించిన మీదట, అర్హులైన వారిని గుర్తించి రేషన్ కార్డులు వంపిణీ చేశానున్నారు.ఇందులో 34,730 మంది పేర్లు కొత్త చేర్చామన్నాడు. పాపన్నపేట మండలంలో కొద్దిగా 479 రేషన్ కార్యలుపంపిణీ జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఓ రమాదేవి, తహశీల్దార్ సతీష్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందా్నాయక్, మండల నాయకులు ప్రశాంత్రెడ్డి, మోహన్, సురేష్, ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తికి ఐదేళ్ల జైలు

**జహీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:** అక్రమంగా ఎండు గంజాయిని తరలించిన వ్యక్తికి బుధవారం జైలు శిక్షను ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సిఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... 2020లో జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముంబాయికి చెందిన నట్రాజ్ హుస్సేన్ వాహనాన్ని తనిఖీ చేయగా 16కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారన్నారు. సంగారెడ్డి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె జయంతి కేసు పూర్వాపరాలను పరిశీలించి బుధవారం నిందితుడు నట్రాజ్ హుస్సేన్‌కు 5 సంవత్సరాల కారాగార శిక్షణతో పాటు 25వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ... ఇద్దరికి తీవ్ర గాయాలు

**పాపన్నపేట, జూలై 30, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనాలు ఢీకొనన ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమం మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పాపన్నపేట మండలం నార్సింగి శివారులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మల్లంపేట గ్రామానికి చెందిన పుట్టి నాగరాజు కులవృత్తి చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం నార్సింగిలో చేపల వేట చేసుకొని విక్రయించి సాయంత్రం స్వగ్రామమైన మల్లంపేటకు ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో మెదక్ నుండి ద్విచక్రవాహనం దాదాయిపల్లికి చెందిన నర్వ సాయిబాబా స్వగ్రామమైన పెద్దశంకరం పేట మండల పరిధిలోని దాడంపల్లి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళుతూ రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురురుగ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో పుట్టి నాగరాజు తలకు తీవ్రగాయాలు కాగా సాయిబాబాకు కాలు విరిగింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పాపన్నపేట పోలీసులు, 108 వాహనంకు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి ద్విచక్రవాహనాలను స్థానిక పోలీసు ఠాణాకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సైబర్ క్రైమ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్ట్


నిందితుని వివరాలు తెలుపుతున్న సిఐ మహేందర్‌రెడ్డి

**మర్కుక్, జూలై 30 (ప్రభాతవార్త):** సైబర్ క్రైమ్‌కు పాల్పడితే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మర్కుక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొన్ని నెలల క్రితం సైబర్ క్రైమ్‌కు పాల్పడిన వ్యక్తిని మర్కుక్ పోలీసులు అదుపులోకి తీసుకోగా ఆ వ్యక్తి వివరాలను బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామానికి చెందిన కొలకాని బాలకృష్ణ సైబర్ క్రైమ్‌కు పాల్పడగా అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మర్కుక్ ఎస్ఐ దామోదర్, పోలీసు సిబ్బంది ఉపేందర్ ఉన్నారు.

## అదుపు తప్పి డ్రైనేజీలో దిగిన స్కూల్ బస్సు



అదుపు తప్పి డ్రైనేజీలోకి వెళ్లిన స్కూల్ బస్సు

**హుస్నాబాద్ రూరల్, జూలై 30, ప్రభాతవార్త :** అదుపు తప్పి స్కూల్ వ్యాన్ రోడ్డు పక్కనే ఉన్న మురుగు కాల్వలోకి దూసుకెళ్లిన సంఘటన పొట్లపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్‌లోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన బస్సు విద్యార్థులను తీసుకుని వెళ్తుండగా పొట్లపల్లిలోని టర్నింగ్ వద్ద డ్రైవర్ చూసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే బస్సులో ఉన్న విద్యార్థులకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదని గ్రామస్థులు చెబుతున్నారు. బస్సు అదుపు తప్పిన విషయంతెలుసుకున్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురైనా ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుసుకున్నాక ఊపిరి పీల్చుకున్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలల బస్సులు నడిపేందుకు అనుభవం ఉన్న డ్రైవర్లను తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లితండ్రులు అంటున్నారు.

## అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**మునిపల్లి, జూలై 30(ప్రభాతవార్త):** రోడ్డుపైగల గుంతను తప్పించబోయి ఆర్టీసి బస్సు అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని లోనికలాన్ శివారులోని బుధవారం ఆర్ అండ్ బి రోడ్డుపై జరిగింది. వివరాలలోకి వెళ్తే......సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(ఎపి 29జడ్2008) సదాశివపేట నుంచి మక్తక్యాసారంకు ఉదయం బయలుదేరింది. మక్తక్యాసారం నుంచి తిరుగు ప్రయాణంలో విద్యార్థులు, మహిళలతో కలసి 60 మందికి పైగా ప్రయాణికులున్నారు. లోనికలాన్ శివారులో రోడ్డుమద్యలోగల గుంతను తప్పించబోయి పక్కనే గల కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ మహమూద్ చాకచాక్యంతో వ్యవహరించి బస్సును ఆపుచేయడంతో ప్రయాణీకులకు ఎలాంటి గాయాలు కాలేదు. తాటిపల్లి-మక్తక్యాసారం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డును బాగుచేసి ప్రమాదాలను నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



కాలువలోకి దూసుకెళ్లిన ఆర్టీసి బస్సు

## ఘనంగా అయ్యప్ప స్వామి గుడి శంకుస్థాపన

**హత్నూర, జూలై 30, ప్రభాతవార్త:**
హత్నూర, దౌల్తాబాద్, కాసాల గ్రామాల పరిధిలో అయ్యప్పస్వామి గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, మండల అధ్యక్షులు కర్ర కృష్ణముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, సత్యం, దుర్గారెడ్డి, మణిదీపు, సురేందర్‌రెడ్డి, అంబటి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం విశేషపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్‌రావు, పురోహితులు నిరంజన్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ జగ్గయ్యగారి శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ రీజియన్‌చైర్మన్ సంజయ్‌గుప్త, లయన్స్ క్లబ్ సభ్యులు నేతి శ్రీనివాస్, గుడాల రాధాకృష్ణ, మల్లేశంగౌడ్, దొంతుల సత్యనారాయణ, నాగేందర్, కుమారస్వామి, రామ్‌ఫనిదర్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు డాక్టర్ శైలజ, సభ్యులు సునీత, మేఘమాల, స్రవంతి, సుజాత రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పిఎంశ్రీ హైస్కూల్ శిలాఫలకం ఆవిష్కరణ

**హవేలీఘనపూర్, జూలై 30, ప్రభాతవార్త:**
ఉత్తమ పిఎంశ్రీ పాఠశాలలో ఎంపికలో భాగంగా మెదక్ జిల్లా నుండి హవేలీఘనపూర్ మండలపరిధిలోని ఉన్నత పాఠశాల కూచన్‌పల్లి ఎంపిక కావడం పట్ల బుధవారం ఉన్నతపాఠశాల కూచన్‌పల్లి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నుంచి ఉత్తమ పిఎంశ్రీ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా తమపాఠశాలకు సంబంధించిన శిలాఫలకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మండల విద్యాధికారి మధుమోహన్ సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉత్తమ పిఎంశ్రీ స్కూల్ ఎంపిక కావడంతో పాఠశాలకు కంప్యూటర్లు, సంగీత పరికరాలు, సైన్స్ ల్యాబ్‌లు గ్రంథాలయం, కిచెన్, గార్డెన్, అదనపు తరగతిగదులు, వంటి ఎన్నోసౌకర్యాలు పాఠశాలకు సమకూర్చబడ్డాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మధుమోహన్ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన అన్నిరకాల వసతులు ప్రభుత్వ పాఠశాలలో సమకూర్చబడుతున్నాయని, ఈసందర్భంగా వారు పోషకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో శివరాజ్, సుకన్య, పంతంగి శ్రీనివాస్, ఎల్ మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శశికుమార్, ఎల్లం, రాజు, వినోద్ సంతోష్‌కుమారి, కృష్ణవేణి, గంగమణి, టి.శ్రీనివాస్, శశికుమార్‌రెడ్డి, మండలసిబ్బంది సందీప్, గిరి, గంగాధర్, స్వప్న పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ఎరువుల కొరత లేదని, ఎరువుల పంపిణీ కేంద్ర ప్రభుత్వానిది అయినా కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావులు ముందుచూపుతో రాష్ట్రంలో ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలతో పోల్చుకుంటే గజ్వేల్‌లో రైతులకు సరిపడా ఎరువుల నిల్వ ఉండేవిధంగా తూంకుంట నర్సారెడ్డి ప్రతిరోజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో, జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ అధికారులతో సమన్వయ పరుస్తూ రైతులకు ఇబ్బందికలుగకుండా కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు యూరియాతో పాటు నానోయూరియా కూడా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివులు, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్‌గౌడ్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ఆగస్టు 5న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలి**
**-ఉపాధ్యాయసంఘాల పోరాటకమిటీ రాష్ట్రనాయకుడు సత్యనారాయణ**

**గజ్వేల్, జూలై 30, ప్రభాతవార్త:**
విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను, ఆగస్టు 23న రాష్ట్ర స్థాయిలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ రాష్ట్రనాయకులు వి.సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల పరిధిలోని అహ్మదీపూర్ పాఠశాల ఆవరణలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రనాయకుడు వి.సత్యనారాయణ, టిపిటిఎఫ్ కౌన్సిలర్ పి.శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగసమస్యల పరిష్కారానికి ఆగస్టు 5న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్‌టైం, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌లకు డిప్యూటీ ఈఓ పోస్టులను, మండలాలకు సంబంధించి ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 30, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లను హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో అండర్ 14,16,18,20 బాలబాలికలు సీనియర్ పురుషులు, మహిళలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాల వారీగా అథ్లెటిక్స్ ఎంపికలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం సెలెక్షన్ ట్రయల్స్‌ను అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహమ్మద్ జావిద్‌అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సిఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, మొమెంటోస్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో డివైస్ఓ కాసిం బేగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని, ఆసిఫ్, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కృష్ణ, పిడిలు, పిఈటిలు, డిఎస్ఎ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపులేకుండా నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి: పిడిఎస్‌యు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 30, ప్రభాతవార్త:**
ప్రభుత్వ అనుమతి లేకుండా పటాన్‌చెరులో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై చర్యలుతీసుకోవాలని కోరుతూ బుధవారం పిడిఎస్‌యు విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్‌బోర్డ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వాళ్ళు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, అనిల్, సిద్ధు, దుర్గ, ప్రసాద్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఎస్‌వి.సిల్క్ యజమాని, లయన్స్‌క్లబ్ గజ్వేల్ మేదపేర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.రాంరెడ్డి, జిల్లా రమేష్, సదానందం, గోవర్ధన్, తేజస్వి, రవి, నాగేందర్, కరుణాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోలేదు

**-ప్రజల దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్ కుట్ర..**
**-మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్**



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్

**మెదక్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావ్ డెవలప్‌మెంట్ విజన్ ఉన్న లీడర్ అని, విజయడైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడుప్రచారం చేస్తున్నారని మెదక్ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రావ్‌లు తెలిపారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్‌నేతలు కుట్ర చేస్తున్నారని, వారి కుట్రలను పటాపంచలు చేసే రోజులు ముందున్నాయన్నారు. రూ.55 కోట్లతో త్వరలో మెదక్‌పట్టణంలో అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేటకు సంగారెడ్డికి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్‌కు తీసుకువచ్చేలా ఎమ్మెల్యే రోహిత్‌రావ్ కృషిచేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అబద్ధాలు మానుకొని మెదక్ అభి వృద్ధిపై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేం దుకు బిఆర్ఎస్‌నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈసమావేశంలో మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యంగౌడ్, లింగం, లక్ష్మినారాయణ, కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారిశేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు హంజద్, భానీ, నిఖిల్ ఉన్నారు.

# ఆలయం పునర్నిర్మాణానికి కృషి చేస్తాం

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,**
**రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతూన్న దృశ్యం

**దుబ్బాక, జూలై 30, ప్రభాతవార్త:**
అక్బర్‌పేట భూంపల్లి మండలపరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వరస్వామి వారి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎస్సీ ఓంప్రకాష్, స్తపతి లింగం ఇతర ఎండోమెంట్ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసి సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూడవెల్లి దేవస్థానానికి గత ప్రభుత్వంలో మంజూరు అయి నటువంటి సిజిఎఫ్ నిధులతో పనులు పూర్తి చేయించాలని పైఅధికారులను ఆదేశించారు. రామ లింగేశ్వరస్వామివారికి ప్రతి ఏటా మాఘ అమావాస్య రోజున భక్తులు తండోపతండాలుగా వచ్చి ఆ మహాశివుని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అసౌకర్యాలు ఉండకుండా, ఆలయంలో, ఆలయ ప్రాంగణంలో అన్ని వసతులు ఏర్పాట్లుచేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులు ఆలయాన్ని పునర్నిర్మించడానికి, ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. దుబ్బాక ఎమ్మెల్యే, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డికి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి వారితోపాటు అధికారులకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు మర్యాదపూర్వకంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ సన్నిధిలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, బక్కి వెంకటయ్యలకు ఆలయ అర్చకులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి, మాజీ జెడ్పిటిసి కడతల రవీంధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, పిఎస్‌సిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మాజీ ఎంపిటిసి బండారి స్వామిగౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చంద్రం, నాయకులు మండల కుమార్, పోతనక రాజయ్య, సిరియార్ రాజమౌళిపంతులు, చింతల కృష్ణ, దమ్మగౌని ప్రశాంత్‌గౌడ్, ధర్మరం బిక్షపతి, పాతూరి శ్రీనివాస్‌గౌడ్, బండి రాజు, ఆలయ అర్చకులు సాంకేత్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-గజ్వేల్ ఏసిపి జి.నరసింహులు**
**-విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఏసిపి**

**గజ్వేల్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని, బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని గజ్వేల్ ఏసిపి జి.నరసింహులు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లో గల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు ర్యాగింగ్, ఈవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహులు మాట్లాడుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని, బాలికల, మహిళల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో మగవారితో పోటీపడి మహిళలు ఉద్యోగాలు సాధిస్తున్నారని, విద్యార్థులు చక్కగా చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమారాణి, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేష్, అనిల్, మహిళా కానిస్టేబుల్ శ్యామల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నానోయూరియా, నానోడిఎపి వాడకంపై అవగాహన

**జగదేవ్‌పూర్, జూలై 30, ప్రభాతవార్త:**
రైతులు పంటలకు ఎక్కువమొత్తంలో యూరియాను వాడవద్దని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో రైతులకు నానోయూరియా, నానోడిఎపి పంటలకు ఏవిధంగా వాడాలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 500ఎంఎల్ నానోయూరియా 45కేజీల యూరియాబస్తాతో సమానమని, రైతులందరూ నానోయూరియాను, నానోడిఎపిని వాడి ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. నానో యూరియా ఇసుకలో కలిపి పంటలకు చల్లరాదని, కేవలం పిచికారి మాత్రమే చేయాలన్నారు. అదేవిధంగా డిఎపి బస్తాలను ఒకే దఫా వాడాలని, అది ఆరునెలల పాటు మొక్కలకు పనిచేస్తుందని, కేవలం సూక్ష్మపోషకాలుకలిగిన ఎరువులనుమాత్రమే పంటలకు అందించాలన్నారు. యూరియాను విపరీతంగా వాడితే పంటలు త్వరగా రోగాలబారిన పడతాయని అన్నారు. నానోయూరియా వాడటంతో మొక్కకు అవసరమున్నప్పుడు మాత్రమే నత్రజని అందించి పంట ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు.

**పారా విల్ట్‌తో రైతులు జాగ్రత్తగా ఉండాలి..**

చాట్లపల్లిలో పత్తి పంటను పరిశీలించిన ఎఓ వసంతరావు మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాల నేపథ్యంలో పత్తిపంటలలో పారా విల్ట్ అక్కడక్కడ కనిపిస్తుందని, దాని నివారణకు వెంటనే రైతులు పంటచుట్టూ నీరువెళ్ళేలా కాలువలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా గొర్రును తోలాలని, అదేవిధంగా మొక్కలకు పారావిల్ట్ సోకినట్లయితే సిఓసి ద్రావణాన్ని వేర్లుతడిచేలా పోయాలని సూచించారు. తదనంతరం వట్టిపల్లిగ్రామంలోని ఫర్టిలైజర్‌షాపును తనిఖీచేశారు. రైతులు కొనుగోలుచేసే సరుకులకు విధిగా బిల్లులుఇవ్వాలని, ఎరువులను ఈపాస్ మిషన్‌ద్వారానే విక్రయించాలని, ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువగా అమ్మితే కఠినచర్యలు ఉంటాయన్నారు.

కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, రైతులు దేవేందర్, సాయిలు, కనకయ్య, సత్తయ్య, నర్సింలు, మల్లయ్య, కదుర్ల ఆంజనేయులు, కరుణాకర్ పాల్గొన్నారు.

# అధిక రేట్ల ఎరువులను విక్రయిస్తే డీలర్ లైసెన్స్ రద్దు

**-ఎఓ స్వప్నజాదేవ్**



ఎరువుల విక్రయ దుకాణాలను తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి స్వప్నజాదేవ్

**కౌడిపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**
రైతులకు ఎరువులను ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే సదరు దుకాణం(డీలర్) లైసెన్స్ రద్దు చేయడంతోపాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి స్వప్న జాదేవ్ హెచ్చరించారు. బుధవారం ఎఒ స్వప్న జాదేవ్ మండల కేంద్రంలోని పలు ఎరువుల విక్రయకేంద్రాలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్‌ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. రైతు ఆధార్‌కార్డు వివరాలను లేదా రైతు వేలిముద్రలు తీసుకొని మాత్రమే విక్రయించాలని ఆమె అన్నారు. డీలర్లు ఎప్పటికప్పుడు వివరాలు సరిచూసుకోవాలని అన్నారు. ఎరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని తెలిపారు. ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్లైతే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎరువులనియంత్రణచట్టం ఉల్లంఘించినందుకే కౌడిపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి ట్రేడర్స్‌కి 21రోజులపాటు ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆమె గుర్తుచేశారు. రైతులు, వ్యవసాయ అధికారుల సిఫార్స్ మేరకే ఎరువులను వాడాలని అన్నారు. మోతాదుకు మించి ఎరువుల వాడకల వల్ల భూసారం తగ్గిపోవడంతోపాటు చీడపీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు ముఖ్యంగా ఎరువులవాడకం (యూరియా) తగ్గించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈమెతోపాటు వ్యవసాయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి

**-పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**
మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న ప్రతి ఒక్క పోలీసు ఎలాంటివిధులను నిర్వర్తిస్తున్నారు, సక్రమంగా నిర్వర్తిస్తున్నారా, లేదా అని పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి గంజాయి, గేమింగ్, బెట్టింగ్, గాంబ్లింగ్ నిర్వహించకుండా పరిరక్షించాలని సూచించారు. పోలీసులకు గౌరవం వారి యూనిఫామ్ అని, దానిని సక్రమంగా ధరిస్తూ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ, సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనాస్థలాలకు చేరుకొని, సాధ్యమైనంతవరకు వాటినిపరిష్కరిస్తూ ప్రజలకు పోలీసులపైనమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. కష్టపడి పనిచేసి ప్రజలకు మంచిసేవలు అందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తిప్రతిష్ఠలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి ఉంటూ విధులను విభజించుకొని కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులపై, కేసుల దర్యాప్తుపై, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, పట్టణంలో జరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణపై, బీట్ సిస్టం, పెట్రోలింగ్, డయల్ 100, జరుగుతున్న నేరాలను తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఎస్పై మధుసూదన్‌గౌడ్, టౌన్ ఎస్పై మహేష్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ములుగు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన

**ములుగు, జూలై 30, ప్రభాతవార్త:**
అదృశ్యమైన వ్యక్తిని గుర్తించడంలో పోలీసులు అలసత్వం వహించారని కోపోద్రిక్తులైన బాధితులు ములుగు పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే... ములుగు మండలకేంద్రానికి చెందిన తీగుళ్ల నెహ్రూ అనే వ్యక్తి ఐకెపి కేంద్రంలో పనిచేస్తుండగా గత రెండు రోజుల క్రితం పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటినుండి వెళ్ళాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. కాగా బుధవారం మద్దూర్ మండలం గాగిల్లాపూర్ గ్రామ చెరువులో నెహ్రూ మృతదేహం లభ్యమైందని పోలీసులు అతని కుటుంబీకులకు చెప్పారు. అక్కడికి చేరుకున్న కుటుంబీకులు నెహ్రూ చేతులు, కాళ్ళకు రాళ్ళుకట్టి చెరువులో పడవేసినట్లు గుర్తించారు. తాము ఫిర్యాదుచేసిన వెంటనే పోలీసులుస్పందిస్తే నెహ్రూ హత్యకు గురయ్యేవాడుకాదని కోపోద్రిక్తులైన కుటుంబసభ్యులు, బంధువులు ములుగు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకుదిగారు. సమాచారం అందుకున్న జిల్లా పోలీస్‌యంత్రాంగం అక్కడికిచేరుకొని మృతుని కుటుంబసభ్యులు, బంధువులకు నచ్చజెప్పారు. ఇదిలావుండగా నెహ్రూను హత్య చేసినవ్యక్తి ములుగు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**కొండాపూర్, జూలై 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఆయాగ్రామాలకు చెందిన లబ్దిదారులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సుమారు రూ.23లక్షల90వేల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధరకాల వైద్యచికిత్సలకు, కొన్ని ప్రకృతివైపరీత్యాల వల్ల ప్రభావితమైనవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి విఠల్, కాసాల బుచ్చిరెడ్డి, కొత్తకాపు శ్రీధర్‌రెడ్డి, నాగయ్య, గోవర్ధన్‌రెడ్డి, నగేష్‌ముదిరాజ్, జలీల్, పాండురంగం, మల్లాగౌడ్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ,అక్క మహంకాళీ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపన

**కంటోన్మెంట్, జూలై 30 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు3 అన్ననగర్ చౌరస్తాలోని శ్రీ బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప, అక్క మహంకాళీ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా దేవాలయంలో నిర్వహించిన హోమం, పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్‌ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి గోపాల్, కంటోన్మెంట్ బోర్డు మాజీ విపి సదా కేశవరెడ్డి, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, కురుమ సంఘం పెద్దలు కుంటయ్య, బోయిన్‌పల్లి మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి, ఉడత మహేష్, రాజేష్‌యాదవ్, మురళీ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళినగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 30, ప్రభాతవార్త:**
ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళినగర్‌లో రెండు గల్లీలలో సిసి రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీవాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం మహంకాళి నగర్ కాలనీలో పర్యటించి సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపునీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీవాసులకు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్‌గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వాహనాలు, లాప్‌టాప్‌ల పంపిణీ

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 30, ప్రభాతవార్త:**
బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జూలై 24న ప్రకటించిన విధంగా బుధవారం తెలంగాణ భవన్‌లో దివ్యాంగులకు 6వాహనాలు, విద్యార్థులకు 6ల్యాప్‌టాప్‌లను అందజేశారు. టిఎస్ మాజీచైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆరు వాహనాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆరు లాప్‌టాప్‌లను మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎంపి వినోద్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, రావుల చంద్రశేఖర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగాపాల్గొని అందజేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సత్కారం

**కంటోన్మెంట్, జూలై 30, ప్రభాతవార్త:**
బోయిన్‌పల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ ఆర్.ఆనంద్‌బాబును సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశరావు ఘనంగా సత్కరించారు. బుధవారం నోముల ప్రకాశరావు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమి టివైస్ చైర్మన్ డిబి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో శ్రావణమాస అభిషేకాలు

-ఆలయంలో నిత్యం 2మార్లు పూజలు



శ్రీరామలింగేశ్వర ఆలయంలో శ్రావణమాసం అభిషేకాల దృశ్యం

**న్యాల్‌కల్, జూలై 30, ప్రభాతవార్త:**
పవిత్రశ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లో కొలువున్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం నిత్యం శివనామస్మరణతో మారుమ్రోగుతోంది. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని నెలరోజులపాటు గ్రామానికిచెందిన భక్తులు వంతులవారీగా ఉదయం, సాయంత్రం ఆలయంలో రుద్రాభిషేకం పూజాకార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్వామివారికి అభిషేకాల అనంతరం గ్రామానికిచెందిన భక్తులు సామూహికంగా పారాయణం చేస్తున్నారు. పూజాకార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కొనసాగుతోంది. గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శ్రావణమాసంలో రుద్రాభిషేకం పూజాకార్యక్రమాలు నిర్వహించడం గ్రామంలో ఆనవాయితీగా వస్తోంది.

## నులిపురుగు నివారణకు కృషి సల్పాలి

-ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జూలై 30, ప్రభాతవార్త:**
నులిపురుగు నివారణకు ప్రతి ఒక్కరు తమవంతు కృషిసల్పాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం రామచంద్రాపురంలోని సాయినగర్‌కాలనీలో జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సుకు అంజిరెడ్డి, భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరు తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం విద్యార్థిదశ నుంచే ఆరంభించాలన్నారు. 1 నుంచి 19సంవత్సరాల వయసువారికి కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం నులిపురుగు నివారణకు మాత్రలు (ఆల్బెండజోల్)లను పంపిణీచేస్తూ వస్తోందని వారు గుర్తుచేశారు.

## కల్తీ కల్లు విక్రయించొద్దు-జైలు ఊచలు లెక్కించొద్దు

-అందోల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సాగర్‌రెడ్డి




వనోత్సవంలో మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సిఐ సాగర్‌రెడ్డి

**చౌటకూరు, జూలై 30, ప్రభాతవార్త:**
గీతకార్మికులు ఈతవనాలను పెంచుకుని నాణ్యమైనకల్లును అందించాలని, కల్తీకల్లువిక్రయించి జైలు ఊచలు లెక్కపెట్టవద్దని అందోల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సాగర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరులో గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుకఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో 75వ వనమహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈతవనాల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈతమొక్కలను నాటారు. ఈసందర్భంగా సిఐ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కల్లుసొసైటీ సభ్యులు వారివారి గ్రామ శివారులోగల చెరువుకట్టలపై, సొంతపొలాల వద్ద ఈతమొక్కలను పెంచుకోవాలని సూచించారు. ఈతమొక్కలను పెంచుకుంటే ప్రజలు నాణ్యమైన కల్లును విక్రయించడంతోపాటు తాము ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్, సందీప్, గౌడసంఘం అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రాధాగౌడ్, రమేష్‌గౌడ్, అనిల్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పికి విశ్రాంత పోలీసు ఉద్యోగుల సన్మానం



అడిషనల్ ఎస్పికి సన్మానంచేస్తున్న విశ్రాంత పోలీసు ఉద్యోగులు

**మునిపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**
సంగారెడ్డిజిల్లా అడ్మిన్ అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ సంజీవరావు గురువారం పదవీవిరమణచేస్తున్న సందర్భంగా రిటైర్డ్ పోలీసు ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కిష్టయ్య, విట్టల్, రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ వేణుగోపాల్‌స్వామి, జనరల్‌సెక్రటరీ మహేష్, వైస్‌ప్రెసిడెంట్ అఫజల్, ప్రభాకర్‌రావు, జహంగీర్, ప్రభాకరరెడ్డి, మల్లికార్జున, ఈశ్వరయ్య, ఆశీఫ్, మాణికరెడ్డి, సురేష్, షరీఫ్, నర్సిములు, బ్రహ్మయ్య, బహుద్దీన్, ప్రభాకర్, యాదగౌడ్, మాజీద్, సుల్తానగౌరి, జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎంఆర్ టీం సభ్యులు



శుభాకాంక్షలు తెలుపుతున్న జిఎంఆర్ టీం సభ్యులు

**నారాయణఖేడ్, జూలై 30, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్‌లో నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమాహారతిని జిఎంఆర్ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతంతెలిపారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించిన వారిలో జిఎంఆర్ టీం సభ్యులు ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రేనాయక్, మాజీసర్పంచ్ పుండ్లిక్, నాయకులు శ్రీకాంత్, తుకారం, బీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌సాగర్, అభిపవర్, నరేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ



సభ్యత్వాన్ని అందజేస్తున్న దశరథ

**కొండాపూర్, జూలై 30, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రైతు రాష్ట్ర కార్యవర్గసభ్యులు సిహెచ్ దశరథ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రైతుల హక్కుల సాధనకోసం జిల్లా కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో బుధవారం మండలంపరిధిలో గంగారంగ్రామ రైతులు స్వచ్ఛందంగా రైతుసంఘం సభ్యత్వం తీసుకొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి దశరథ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు వ్యతిరేకమైన కేంద్రంలో కేంద్రప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని ఆయన అన్నారు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాలను చేయాలని రుణమాఫీ పంట బీమా పథకాన్ని రైతుభరోసా రుణమాఫీ పూర్తిస్థాయిలో సకాలంలో చేసి కౌలు రైతులకు గుర్తించి వారికి రుణ అర్హత కార్డులు అందించి ప్రభుత్వ సంక్షేమపథకాలను వర్తింప జేయాలని డాక్టర్ సామినార్ కమిటీ సూచనల మేరకు పంటకు అయ్యే ఖర్చులకు అదనంగా రూ. 50 జోడించి మద్దతు ధరలు నిర్ణయించాలని దశరథ అన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి రాతపూర్వకంగా వాగ్దానం చేసిన మూడు చట్టాలను మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నా అమలు చేసినట్టే చేసి దొడ్డిదారిన తీసుకువచ్చే ప్రయత్నమే ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదాను ప్రభుత్వ మార్కెట్ యార్డ్‌ల స్థలంలో ప్రైవేటు మార్కెట్లను ఏర్పాటుచేసి బడా కార్పొరేటర్లు లబ్ధిపొందేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్య ఉందని దానివల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కార్పొరేటర్ సమస్యలకు వ్యతిరేకంగా ప్రజల జీవన ఉపాధికై రాష్ట్రంలో ఉన్న రైతులందరూ ఐక్య ఉద్యమాలు, పోరాటాలు ఉధృతం చేయడానికి కలిసిరావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కె.నారాయణరెడ్డి, పోలీసు రామ్‌రెడ్డి, కె.ఎల్లారెడ్డి, వడ్ల బ్రహ్మాచారి, మన్నే అంజయ్య, లంక ఎల్లారెడ్డి, పులిమామిడి అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



సబ్ కలెక్టర్ ఉమాహారతిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, జూలై 30, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్‌కలెక్టర్ ఉమాహారతిని బుధవారం కాంగ్రెస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్‌రావుపాటిల్, రాజు, శివరాజ్, శేరి రాజు, గాండ్ల సుధాకర్, షారుఖ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి, కంకోల్ 108 అంబులెన్సు తనిఖీ



108 అంబులెన్సులను తనిఖీ చేస్తున్న అధికారులు

**మునిపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**
మునిపల్లి, కంకోల్‌లోని 108 అత్యవసరసేవల అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం రాష్ట్ర నాణ్యత విభాగశాఖ (క్వాలిటీ డిపార్ట్మెంట్) తనిఖీ అధికారి షేక్‌ఫయాజ్ జిల్లామేనేజర్ శ్రీషేక్‌శాలి హుస్సేన్ తనిఖీలు జరిపారు. పనితీరును, రికార్డులను పరిశలించారు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. వారిపనితీరుబాగుందని ప్రశంసించారు. క్షతగాత్రులకు తగుసేవలందించాలని సూచించారు. అత్యవసరసమయంలో నిర్లక్ష్యం చేయ కూడదన్నారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం ముప్పై 108 అంబులెన్సులను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ అనుసంధానంతో సేవలందిస్తున్నది. ఈ తనిఖీలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జుబేర్, పైలట్ మహమ్మద్ మురాద్‌అలి పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు




శుభాకాంక్షలు తెలుపుతున్న బాపు మల్‌శెట్టి

**నారాయణఖేడ్, జూలై 30, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతన సబ్‌కలెక్టర్‌గా నియమితులైన ఎన్.ఉమహారతిని వారికార్యాలయంలో తెలంగాణరాష్ట్ర గొర్రెలమేకలపెంపకందార్ల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్‌శెట్టి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలిపారు. వారితోపాటు వివిధకులసంఘాల నాయకులు, కల్లుగీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, గోవిందునాయక్, మల్లారెడ్డి, నాయిబ్రాహ్మణసంఘం జిల్లా కోఆర్డినేటర్ నరేందర్, విప్పలకార్, మైనారిటీ నాయకులు సంధాని, ఎస్సిసెల్ నాయకులు సామెల్. గొర్రెల మేకల పెంపకందార్ల సంక్షేమసంఘం గౌరవాధ్యక్షులు దూలెప్ప ఉన్నారు.

## డ్రైనేజి నిర్మాణం పనులు నాణ్యతగా నిర్మించాలి

-పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పనగేష్



డ్రైనేజి నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూలై 30, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 12వ బ్లాక్‌లో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం పనులను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ డ్రైనేజి నిర్మాణం పనులు నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు. పాతడ్రైనేజి పూర్తిగా మూసివేస్తారని, అందుకు బస్తీలోని ప్రతి ఒక్కరు నూతన్ పైప్‌లైన్‌లోకి కలుపుకోవాలన్నారు. ప్రజలు ఇంటర్నల్ లైన్‌కు కలిపేసుకుంటే త్వరలోనే సిసి రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జలమండలి సిబ్బంది నాయక్‌ను అందరి వద్ద సంబంధిత పత్రాలు అందుకుని అందిరికీ మంచినీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, పుట్నల్ సత్యనారాయణ, పుట్నల్ అశోక్, పుట్నాల్ సురేందర్, కుమార్, జన్ముల యాదయ్య, అరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిపార్టీలో యువకుల చేరికలు..

-ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరిఅంజిరెడ్డి

**పటాన్‌చెరు, జూలై 30, ప్రభాతవార్త:**
బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీల యువత బిజెపి పార్టీలో చేరారు. బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి యువతకు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన యువత బిజెపి అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్‌కృష్ణారెడ్డి చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు తమకు నచ్చినందుకు పార్టీలో చేరడం జరిగిందని ఈసందర్భంగా యువకులు చెప్పారు. ఈ సందర్భంగా బొల్లారం బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి యువత కృషి ఎంతో అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు టి.రవీందర్‌రెడ్డి, జిల్లా బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టి.మేఘనరెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు వి.శ్రీకాంత్‌చారి, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, మోహిత్ రాజ్‌పుత్, సురేష్, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిజివిపి జెండావిష్కరణ



జెండాను ఆవిష్కరిస్తున్న టిజివిపి అధ్యక్షులు శివకుమార్

**హవేలీఘనపూర్, జూలై 30, ప్రభాతవార్త:**
టిజివిపి 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వకళాశాలలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా బాలరాజు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివకుమార్, సాయికృష్ణ, మహి, ప్రశాంత్, రాహుల్ పాల్గొన్నారు.

# యుఎస్‌పిసి 2వ దశ పోరాటాన్ని విజయవంతం చేద్దాం

-ఆగస్టు 5న కలెక్టరేట్ ముందు ధర్నా

-5న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన యుఎస్‌పిసి జిల్లా నాయకులు



ధర్నాకు పిలుపునిస్తున్న నాయకులు

**కంది, జూలై 30, ప్రభాతవార్త:**
యుఎస్‌పిసి రాష్ట్ర కమిటి పిలుపు మేరు మూడు దశల పోరాటంలో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో జిల్లాలోని ఆయా మండలాల్లోని తహసీల్దార్‌ల ద్వార రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి సమస్యల మెమోరండంను సర్పించిన మొదటి దశ పోరాటాన్ని విజయవంతం చేశామని, రెండవ దశ పోరాటంలో భాగంగా ఆగస్టు 5వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయవంతం చేయాలని యుఎస్‌పిఎస్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉపాధ్యాయులు స్వచ్ఛంధంగా ధర్నాకు హాజరై ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కంది, సంగారెడ్డి మండలాల్లోని జిల్లా పరిషత్ కంది, పోతిరెడ్డిపల్లి, జిహెచ్ఎస్ సంగారెడ్డి కాంప్లెక్స్ సమావేశాలకు యుఎస్‌పిసి నాయకులు యం సోమశేఖర్, బి సాయిలు, సుమలత, అరుణ, యాదగిరి, భాస్కర్‌రెడ్డిలు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని సూచించారు.

## బసవతత్వాన్ని అందరికీ వివరించండి

-బసవేశ్వర ప్రచారకమిటీ సభ్యులు భారతిపాటిల్



బసవతత్వాన్ని ప్రచారంచేస్తున్న భారతిపాటిల్

**నాగల్‌గిద్ద, జూలై 30, ప్రభాతవార్త:**
మహాత్మా బసవేశ్వర తత్వాన్ని పల్లెపల్లెలో వివరించాలని కర్ణాటకలోని బీదర్ బసవేశ్వర ప్రచారకమిటీ బాధ్యురాలు భారతిపాటిల్ వివరించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో కొనసాగుతున్న శ్రావణమాస ప్రవచన కార్యక్రమం పట్టణంలోని బసవమండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా భారతిపాటిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బసవేశ్వరుడు సూచించినమార్గంలో పయనించాలన్నారు. ప్రతినిత్యం కొంతసమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు. భక్తితోనే ముక్తి లభిస్తుందన్నారు.

## విద్యతో పేదరికాన్ని జయించవచ్చు

-విద్యార్థినులతో కలిసి అస్మా సహపంక్తి భోజనం

**న్యాల్‌కల్, జూలై 30, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను నియోజకవర్గ మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా బుధవారం సందర్శించారు. ఇటీవల పాఠశాల విద్యార్థినులు అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకుని ఇకముందు విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేలా అనారోగ్యానికి గురికాకుండా తగుచర్యలు తీసుకోవాలని బాధ్యులకు సల్మా సూచించారు. వంటశాల, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థినులతో కలిసి సల్మా సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినులు, సిబ్బంది పలువిన్నపాలుచేయగా అస్మా కలెక్టర్‌కు ఫోన్‌లో వివరించగా నేరుగావచ్చి సమస్యలను తెలపాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు అస్మా వివరించారు. కార్యక్రమంలో మహిళాకాంగ్రెస్ న్యాల్‌కల్ బ్లాక్ నాయకురాలు కొత్తపల్లి శారదభాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, స్నేహ, ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీని సందర్శించిన ఎన్ఎల్ఎం బృందం

**కంది, జూలై 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని చేరియాల గ్రామ పంచాయతీని బుధవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ (ఎన్ఎల్ఎం) బృందం బివి సూరంజన్‌రెడ్డి, ఎం. సాధిక్‌అలీల ఆధ్వర్యంలో సందర్శించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని 5మంది ఉపాధిహామీ కూలీలు, 5మంది పెన్షనర్లతోపాటు స్వయం సహాయక మహిళాసభ్యులతో, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో సమావేశం అయి అమలవుతున్న పథకాలపై ఆరాతీశారు. గ్రామంలోని అవెన్యూ ప్లాంటేషన్, బృహత్‌పల్లె ప్రకృతి వనము, స్మశాన వాటిక, సిసి రోడ్లు, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న కార్యకలాపాలు, ఖర్చుల నమోదు, ఆస్తుల వివరాల కోసం ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ జి.బాలరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్, పిఆర్ ఎఈ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఎపిఓ గురుపాధం, ఇసి అనురాధ, టెక్నికల్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు పట్ల హర్షం

**హవేలీఘనపూర్, జూలై 30, ప్రభాతవార్త:**
2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హైకోర్టు తీర్పుపై మెదక్, హవేలీఘనపూర్ 2003 సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డిఎస్సి 2003 ఉపాధ్యాయులు 20 ఏళ్లుగా పాతపెన్షన్ అమలుచేయాలని కోరుతూ హైకోర్టులో కేసువేయగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై పిఆర్‌టియుటిఎస్ టిఎస్ డిఎస్సి 2003 మహిళాప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషికుమారి, త్రిజేత, విమల, మీనా, విశ్వరూప హర్షం వ్యక్తంచేశారు. బుధవారం వారు మెదక్ జిల్లాకేంద్రంలో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కిందని ఈతీర్పును తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలుచేసేలా చూడాలని వారన్నారు. ప్రభుత్వంలో అనాలోచిత విధానాలతో నియామకాలు ఆలస్యం అయ్యాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వెంటనే జివోలను విడుదల చేయాలని వారు కోరారు.

## కుటుంబానికి బీమా ధీమా...

-యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంధ్యారాణి



అవగాహన కల్పిస్తున్న యూనియన్‌బ్యాంక్ మేనేజర్ సంధ్యారాణి

**చిన్నశంకరంపేట, జూలై 30, ప్రభాతవార్త:**
బీమా ఉంటే జీవితానికిధీమా, కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని యూనియన్‌బ్యాంకుమేనేజర్ సంధ్యారాణి తెలిపారు. బుధవారం మండల పరిధి చెన్నాయిపల్లి ఖాతాదారులకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈసమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంజెబివై కింద సంవత్సరానికి రూ.20, పిఎంఎస్‌బివై కింద రూ.436 చెల్లిస్తే పెన్షన్‌లు, లబ్దిదారుడు మరణిస్తే రూ.2లక్షల వరకు ఇన్సూరెన్స్‌లు వంటివి లభిస్తాయని తెలిపారు. బ్యాంకుసిబ్బంది వ్యక్తిగతసమాచారంకోసం ఫోన్‌చేయరని ఈవిషయంపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఐ కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన సుధాకర్‌రెడ్డి

**మనూర్, జూలై 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రాయిపల్లిగ్రామానికిచెందిన నౌసిన్‌బేగం అనారోగ్యానికి గురికావడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైనచికిత్స అందుకునేందుకు జిల్లా కాంగ్రెస్‌నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి బుధవారం రూ. 18వేల5వందల సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, రాజు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, సొసైటీ మాజీడైరెక్టర్ వెంకట్‌రెడ్డి, అశోక్ రావుపాటిల్, నారాయణ, నవాజ్, షరీఫ్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జహీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణానికిచెందిన 12మందికి రూ.3లక్షల39వేల5వందల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచనలమేరకుపంపిణీచేశారు. అల్లిపూర్‌కుచెందిన పల్లిలలితకురూ.55వేల5వందలు, గిరిశంకర్‌కురూ.33వేలు, మొహమ్మద్ ఇస్మాయిల్‌కు రూ.60వేలు, రాంనగర్‌కుచెందిన మొహమ్మద్‌సాధక్‌కు రూ.29వేల5వందలు, రాచన్నపేటకుచెందిన మారెల్లివెంకటయ్యకు రూ. 19వేలు, ఎపిహెచ్‌బికిచెందిన సోమశేఖర్‌కురూ.11వేల5వందలు, రంజోల్‌కుచెందిన కొత్తకళావలికిరూ.11వేల5వందలు, మంగలిఅంబికకు రూ.9వేలు, ఆర్యనగర్‌కుచెందిన నిశ్రత్‌ఫాతిమాకురూ.13వేల5వందలు, హోతి (కె)కుచెందిన బుష్రబేగంకురూ.60వేలు, పాండురంగవీధికిచెందిన అమీనా సుల్తానాకురూ.16వేలు, మాణిక్‌ప్రభువీధికిచెందిన కందిరాంరెడ్డికి రూ.21వేల సిఎంఆర్ఎఫ్‌చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నామరవికిరణ్, యాకూబ్, మొహమ్మద్‌యూసఫ్, మంజుల, శివప్ప, సత్యముదిరాజ్, గణేష్, ప్రభు, శంకర్‌పాటిల్, దీపక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.